News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :105 | ఖమ్మం | ఆదివారం, జూన్ 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




- మిస్ వరల్డ్ 2025 కిరీటం థాయ్‌లాండ్ సుందరి సొంతం.. ఓపల్ భావోద్వేగం
- మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత
- ఓపల్ సుచాతకు కిరీటాన్ని అలంకరించిన మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా
- ఇది 72వ ప్రపంచ సుందరి పోటీ
- ఫస్ట్ రన్నరప్‌గా మిస్ పోలెండ్, సెకండ్ రన్నరప్‌గా మిస్ పోలాండ్
- మూడో రన్నరప్‌గా నిలిచిన మిస్ మార్టినిక్

# ప్రపంచ సుందరి సుచాత చువాంగ్



## మిస్ వరల్డ్ కిరీటం సొంతం చేసుకున్న థాయిలాండ్ భామ

మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత సొంతం చేసుకున్నారు. మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ హాసెట్ డెరెజే, రెండో రన్నరప్‌గా మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్‌గా మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం ఉత్కంఠభరితంగా ఫైనల్స్ జరిగాయి. ప్రపంచ సుందరిగా గెలిచిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని అలంకరించారు. సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ అందనుంది. 21 ఏళ్ల సుచాత ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్టూడెంట్, మోడల్. 2024 మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ పోటీల్లో మూడో రన్నరప్‌గా నిలిచిన ఆమెకు త్రుటిలో కిరీటం చేజారింది. ఈసారి మిస్ వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్నారు. థాయ్‌లాండ్ నుంచి మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న తొలి భామగా నిలిచారు. వివరాలు 2లో..

# గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

## ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం



- అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం
- రంగారెడ్డి జిల్లా ఎంకేపల్లి గోశాల డిజైన్లకు త్వరలో ఆమోదం
- గోశాలల ఏర్పాటుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి విడతలో వర్సిటీలు, ఆలయ భూముల్లో నిర్మాణాలు
- కనీసం 50 ఎకరాల్లో స్వేచ్ఛగా తిరిగేలా వసతులు
- నిర్వహణలో ధార్మిక సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు వివరాలు 2లో..

# మహేశ్ గౌడ్ వి చిల్లర వ్యాఖ్యలు

- బీఆర్ఎస్ మాజీ నేతలను వ్యక్తిగతంగా ఎన్నడూ కలవలేదని క్లారిటీ
- ఈటలతో హరీశ్ భేటీ అయ్యారన్న కాంగ్రెస్ నేత మహేశ్ గౌడ్
- మహేశ్ గౌడ్ ఆరోపణలను ఖండించిన హరీశ్ రావు

వివరాలు 2లో..



# విద్యాశాఖలో ప్రక్షాళన: లోకేశ్ కీలక ప్రకటనలు, సంస్కరణల వెల్లడి

- విద్యావ్యవస్థపై జగన్ తీరును తప్పుబట్టిన మంత్రి లోకేశ్
- గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటుకు మారినట్లు వెల్లడి
- టీచర్ల బదిలీల్లో గత మంత్రి అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- సీబీఎస్ఈ, ఐబీ, టోఫెల్ అమలుపై జగన్‌వి అసత్య ప్రచారాలు అని మండిపాటు

వివరాలు 2లో..



# జూన్ 4న ఢిల్లీకి సీఎం రేవంత్



జూన్ 4న సీఎం రేవంత్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీకి వెళ్లానున్నారు. పీసీసీ కార్యవ ర్గం, కేబినెట్ విస్తరణపై అధినాయకత్వం తో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇప్ప టికే పలుమార్లు హస్తిన వెళ్లి ఈ రెండు అంశాలపై చర్చించారు. పీసీసీ కార్యవర్గందాదాపుగా ఖరారైందనే ప్రచారం జరిగినప్పటికీ అది కాస్తా పెండింగ్ లో పడిపోయింది. ఇదే తరుణంలో ఏఐసీసీ రాష్ట్రవ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రానికి వచ్చారు. ఇక్కడే ఉంటూ పలు జిల్లాల నేతలతో మాట్లాడుతూ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. వివరాలు 2లో..



# నేటి నుంచి రేషన్ దుకాణాల్లోనే సరుకులు

- జూన్ 1 నుంచి పేదలకు రేషన్ దుకాణాల్లోనే నిత్యావసరాలు
- ప్రతినెలా 1 నుంచి 15 వరకు సరుకుల పంపిణీ
- ఉదయం 8-12, సాయంత్రం 4-8 వరకు షాపులు తెరిచే ఉంటాయి
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ అందించే సౌకర్యం

వివరాలు 2లో..

# కవిత వ్యాఖ్యలపై స్పందించిన బండి సంజయ్

- కవిత వ్యవహారం ఓ ఫ్యామిలీ డ్రామా అని బండి సంజయ్ విమర్శ
- బీఆర్ఎస్‌లో "కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్" నడుస్తోందని ఎద్దేవా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని ఆరోపణ
- వేములవాడ రాజన్న గోశాలలో కోడెల మృతిపై విచారం వ్యక్తం చేసిన సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సైనిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్య

వివరాలు 2లో..



# ఆంధ్రప్రదేశ్ అలా చేస్తుంటే రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు

- కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి ప్రస్థానమన్న కవిత
- సీఎం రేవంత్ రెడ్డి 'జై తెలంగాణ' నినాదం చేయాలని డిమాండ్
- నదీ జలాలపై జూన్ 2న ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్
- కేసీఆర్‌కు అండగా తెలంగాణ జాగృతి ఉంటుందని వెల్లడి
- కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడమంటే తెలంగాణను అవమానించడమేనని వ్యాఖ్య

బనకచర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిని తరలించుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ సంస్థ భవిష్యత్ కార్యచరణతో పాటు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాగృతి సంస్థ ఆవిర్భావం, వివరాలు 2లో..



# అణచివేతతో వైసీపీ మరింత బలోపేతం



- చంద్రబాబు ప్రభుత్వంపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆరోపణలు
- ఏపీలో 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలవుతోందని విమర్శ
- వైసీపీ నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆక్షేపణ
- పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన
- ప్రభుత్వ చర్యలతో వైసీపీ మరింత బలపడుతుందని వ్యాఖ్య
- అరాచక పాలన ఎక్కువ కాలం సాగదని హెచ్చరిక

వివరాలు 2లో..

# ప్రపంచ సుందరి సుచాత చువాంగ్

- మొదటి పేజి తరువాయి

భారత్ తరఫున పోటీల్లో పాల్గొన్న నందిని గుప్తాకు నిరాశే ఎదురైంది. టాప్-20కి ఆమె పరిమితమైంది. హైదరాబాద్ వేదికగా మూడు వారాలపాటు జరిగిన మిస్‌వరల్డ్ పోటీలు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరిగిన ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొన్నారు. శనివారం నాటి ఫైనల్ పోటీలు అన్నిదేశాల సుందరీమణుల పరిచయం, ర్యాంప్‌వాక్‌తో ప్రారంభమయ్యాయి. డిజైనర్ అర్చనా కొచ్చర్ డిజైన్ చేసిన తెలంగాణ, భారతీయ సంప్రదాయ పట్టు వస్త్రాలతో ముద్దుగుమ్మలు మరింత మెరుస్తూ సభికులకు అభివాదం చేశారు. ఆ తర్వాత టాప్ 40లోకి అర్హత సాధించిన దేశాలను ఖండాల వారీగా వేదికపై ఆహ్వానించారు. అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానాలో ఒక్కో ఖండం నుంచి పది మందికి చోటు కల్పించారు. తర్వాత టాప్ 20, టాప్ 8ను ఎంపిక చేశారు. మిస్ వరల్డ్‌గా గెలిస్తే ఏం చేస్తారనే ఉమ్మడి ప్రశ్నను వీరిని అడిగారు. 45 సెకన్లలో అత్యుత్తమంగా సమాధానం చెప్పిన నలుగురిని ఆయా ఖండాల విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ప్రపంచ సుందరిని తేల్చేందుకు న్యాయ నిర్ణేతలు ప్రశ్నలు అడిగారు. ఇచ్చిన సమాధానాల ఆధారంగా మిస్ వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ భామను ప్రకటించారు.

### న్యాయ నిర్ణేతలు వీరే

పోటీలకు నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్, మాజీ మిస్ ఇండియా నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ కెరినా టిర్రెల్, 72వ మిస్‌వరల్డ్ అఫిషియల్ స్టేజ్ డైరెక్టర్ డోనా వాల్ష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జ్యూరీ ఛైర్‌పర్సన్‌గా జూలియా మోర్లే ఉన్నారు. 2016 మిస్‌వరల్డ్ స్టెఫాని డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

### ఫైనల్ పోటీలను తిలకిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి

### అలరించిన నృత్యాలు..

బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ నృత్య ప్రదర్శనలతో అలరించారు. నాటు నాటు తెలుగు పాటకు స్టెప్పులతో ఆడిటోరియం దద్దరిల్లింది. మిస్ ఇండియా నందిని గుప్తాతో సహా మిగతా పోటీదారులు వారి స్థానాల్లోనే పాటకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులతోపాటు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రముఖ నటుడు చిరంజీవి దంపతులు, ఇతర సినీ ప్రముఖులు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం రమేశ్, నటి కుష్బూ, నటుడు మహేశ్‌బాబు కుమార్తె ఘట్టమనేని సితార, తదితరులు పాల్గొన్నారు.

### పలువురు విదేశీ అతిథులు

పోటీల్లో పాల్గొన్న సుందరీమణుల తల్లిదండ్రులు, బంధువులు పలువురు ఫినాలేకు వచ్చారు. విజేత మిస్ థాయ్‌లాండ్ సమీప బంధువులతోపాటు ఫిలిప్పీన్స్ సహా ఇతర దేశాల నుంచి పలువురు పాల్గొన్నారు. 3,500 మంది ప్రత్యక్షంగా పోటీలను తిలకించగా.. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో టీవీల్లో, ఓటీటీల్లో ప్రత్యక్ష ప్రసారంలో కోట్ల మంది వీక్షించారు. అట్టహాసంగా జరిగిన పోటీలు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమై రాత్రి 9.30 గంటలకు వరకు సాగాయి.

### మూడు వారాలపాటు..

తెలంగాణలో ప్రపంచ సుందరి పోటీల సందడి మూడు వారాలకు పైగా కొనసాగింది. మే నెల ఆరు, ఏడు తేదీల్లో వివిధ దేశాల భామలు హైదరాబాద్‌కు చేరుకోగా అదే నెల 10న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోటీలు ప్రారంభించారు. శనివారం రాత్రి 72వ మిస్ వరల్డ్ పోటీలు ముగిసినట్లు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు.

### ప్రతి ఒక్కరూ విజేతలే: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచం ముందుంచేందుకు మిస్ వరల్డ్ పోటీలు దోహదపడ్డాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతిని, చరిత్రను, విలువలను గర్వంగా ప్రదర్శించామని పేర్కొన్నారు. 72వ మిస్ వరల్డ్ కిరీటాన్ని కైవసం చేసుకున్న ఓపల్ సుచాతను అభినందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ విజేతలు ఉన్నారని అన్నారు. "మిస్ వరల్డ్ పోటీదారులు వారి నిబద్ధత, మేధస్సు, విలువలు, అందం, ఉద్దేశాలను ఆవిష్కరించారు. ఈ పోటీల ద్వారా 'తెలంగాణ రైజింగ్'ను ప్రపంచానికి పరిచయం చేశాం. ప్రపంచమంతా ఒకే మాట చెబుతుంది తెలంగాణ జరూర్ ఆనా(తెలంగాణకి తప్పకుండా రావాలి)" అని సీఎం పేర్కొన్నారు.

### తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాం: మంత్రి జూపల్లి

మిస్‌వరల్డ్ పోటీలతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి చాటిచెప్పామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో, దిశానిర్దేశంతో అత్యంత ప్రతిష్ఠాత్మక పోటీలను ఘనంగా నిర్వహించాం. రాష్ట్రానికి ఇది గొప్ప విషయం. ఈ పోటీలతో తెలంగాణలో పర్యాటకం పెరుగుతుంది. ప్రభుత్వంలోని అన్ని విభాగాలు సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో నిర్విరామంగా కృషి చేయడంతో ఇది విజయవంతమైంది' అని శనివారం రాత్రి ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఎంపిక ఇలా...

### మిస్ వరల్డ్ పోటీలో 108 దేశాల భామలు పోటీపడ్డారు

**టాప్ 40**

వేర్వేరు పోటీల అనంతరం వీరిని ఎంపిక చేశారు. 16 మంది పోటీల ద్వారా విజేతలుగా నిలిచి ఫాస్ట్ ట్రాక్ విధానంలో రాగా.. మిగిలిన 24 మందిని జడ్జీల ఛాయిస్‌గా ఎంపిక చేశారు. మొత్తంగా ఒక్కో ఖండం తరఫున 10 మందిని ఎంపిక చేశారు.

**టాప్ 20**

తదుపరి రౌండ్‌లో ఒక్కో ఖండం తరఫున ఐదుగురిని మాత్రమే ఎంపిక చేశారు.

**టాప్ 8**

ఈ రౌండ్‌లో ఒక్కో ఖండం తరఫున ఇద్దరిని ఎంపిక చేశారు. మీరు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తారని ఉమ్మడి ప్రశ్న అడిగారు.

**టాప్ 4**

అత్యుత్తమ సమాధానం చెప్పిన నలుగురు ఆయా ఖండాల విజేతలుగా తుది రౌండ్‌లోకి అడుగుపెట్టారు. వీరిని జడ్జీలు ప్రశ్నలు అడిగారు.

**విజేత**

అత్యుత్తమ సమాధానం చెప్పిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాత ప్రపంచ సుందరిగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్‌గా మిస్ ఇథియోపియా, రెండో రన్నరప్ మిస్ పోలండ్, థర్డ్ రన్నరప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు.

# ఆంధ్రప్రదేశ్ అలా చేస్తుంటే రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ప్రస్థానం గురించి కవిత వివరిస్తూ, "కేసీఆర్ గారు, ఆచార్య జయశంకర్ సార్‌ల స్ఫూర్తితో తెలంగాణ జాగృతి ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి నేటికి 18 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇన్నాళ్లూ అశోక్‌నగర్‌లోని కార్యాలయం నుంచి కార్యకలాపాలు నిర్వహించాం. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే మా కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ ప్రయాణంలో ఎంతోమంది ఆశీస్సులు మాకు లభించాయి. మేం చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా ఎన్నో జీవోలు కూడా వచ్చాయి" అని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత విమర్శలు గుప్పించారు. "గత పదేళ్ల కేసీఆర్ పాలనకు, ఇప్పటి కాంగ్రెస్ పాలనకు చాలా తేడా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం జూన్ 2న జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా ఆయన 'జై తెలంగాణ' నినాదం చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం పేరుపైనా ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. "జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు? రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం? తెలంగాణ యువ వికాసం అని పేరు పెట్టాలి" అని ఆమె వ్యాఖ్యానించారు.

బీజేపీ లక్ష్యంగా కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీ బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని, పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించేలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా తమ పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

కేసీఆర్‌కు తాము అండగా ఉంటామని కవిత స్పష్టం చేశారు. "కేసీఆర్ గారికి తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ రెండు కళ్లలాంటివి. ఆయనపై ఈగ వాలినా మేం సహించం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే అది యావత్ తెలంగాణ ప్రజానీకానికి నోటీసులు ఇచ్చినట్లే. తెలంగాణ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు. తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్" అని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మహాధర్నాలో నోటీసుల వెనుక ఉన్న కుట్రను ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

### నదీ జలాల పంపిణీ విషయంలో కవిత ఆందోళన

నదీ జలాల పంపిణీ విషయంలోనూ కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "గోదావరి-కావేరీ నదుల అనుసంధానంతో తెలంగాణకు రావాల్సిన నీళ్లు శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉంది. బనకచర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిని తరలించుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. కానీ, కేంద్రం ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని చెబుతోంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నదీ జలాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి. వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయాలి" అని కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణ జాగృతి ఏర్పాటు వెనుక ఉన్న స్ఫూర్తిని కూడా కవిత గుర్తు చేసుకున్నారు. "కేసీఆర్, ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణ జాగృతిని ఏర్పాటు చేశాం" అని ఆమె తెలిపారు. గతంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ జాగృతి కార్యక్రమాలు చేపట్టినప్పుడు అనేక అవరోధాలు ఎదురయ్యాయని, "తెలంగాణ జాగృతి అంటేనే మిమ్మల్ని తొక్కేస్తారు అని చాలా మంది మేధావులు హెచ్చరించారు. ఆంధ్ర పాలకుల వివక్ష తీవ్రంగా ఉన్నప్పటికీ, వెనకడుగు వేయకుండా ముందుకు సాగాం" అని కవిత వివరించారు. "తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, అది యావత్ తెలంగాణ ప్రజానీకానికి నోటీసులు ఇచ్చినట్లే" అని ఆమె వ్యాఖ్యానించారు.

# అణచివేతతో వైసీపీ మరింత బలోపేతం

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 'రెడ్ బుక్ రాజ్యాంగం' పేరుతో ఒక నూతన అప్రజాస్వామిక పాలన సాగిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టించి, ముఖ్యంగా పోలీసు యంత్రాంగాన్ని అదుపులో పెట్టుకుని ప్రతిపక్ష నేతలను, కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు పాతర వేస్తున్నారని విమర్శించారు. "మేము వస్తే రెడ్ బుక్ రాజ్యాంగం ఉంటుంది, రెడ్ బుక్ పాలన ఉంటుంది అని ఎన్నికలకు ముందే ప్రకటించారు. అదేదో మాటలకే పరిమితం అనుకున్నాం, కానీ ఇప్పుడు దాని పర్యవసానాలు చూస్తున్నాం," అని సజ్జల అన్నారు. వైఎస్ఆర్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఇటీవల నమోదు చేసిన కేసు ఈ కోవలోకే వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏదైనా కేసులో ఆధారాలుంటే ఎంతవరకైనా వెళ్లవచ్చని, కానీ ఏమీ లేకుండా కల్పిత కథలు సృష్టించి, పాత్రలను తయారుచేసి, వాటిని తమ అనుకూల మీడియాలో రోజుల తరబడి ప్రచారం చేసి, ఆ తర్వాత వ్యక్తులను అరెస్టు చేసి కన్ఫెషన్లు రాయించుకుంటున్నారని సజ్జల ఆరోపించారు. "పదేళ్ల క్రితం నాటి సంఘటనలను కూడా ఇప్పుడు తవ్వి తీసి, విష ప్రచారంతో ప్రజల మెదళ్లలోకి ఎక్కించి, కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారు. ఇది సోషల్ మీడియా కార్యకర్తలతో మొదలై, నాయకుల వరకు పాకింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన అణచివేత చర్యల వల్ల నాయకులు, కార్యకర్తలు మరింత గట్టిగా తయారై వస్తున్నారని, వైఎస్ఆర్సీపీ మరింత బలపడుతుందని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ఒక నెల, రెండు నెలలు నాయకులను జైల్లో పెట్టొచ్చు. కానీ వారు బయటకు వచ్చేసరికి మరింత దృఢంగా మారుతున్నారు" అని తెలిపారు. పోలీసు వ్యవస్థ ఒకసారి గాడి తప్పితే, దానిని మళ్లీ దారికి తీసుకురావడం చాలా కష్టమని, ప్రస్తుతం రాష్ట్రంలో అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని అన్నారు. తెనాలిలో జరిగిన ఘటనను, కావలి ప్రాంతంలో బహిరంగంగా అసభ్య నృత్యాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడాన్ని ఆయన ఉదహరించారు. "ఖాకీ డ్రెస్సులో గూండాయిజం కళ్ళ ముందు కనపడుతుంది. అధికారులు కొందరు ప్రభుత్వానికి తాబేదారులుగా మారి ఈ అరాచకాలకు సహకరిస్తున్నారు," అని సజ్జల దుయ్యబట్టారు.

చంద్రబాబు నాయుడు ఈరోజు నాటుతున్న విత్తనాల వల్ల భవిష్యత్తులో భయంకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గ్రహించడం లేదని సజ్జల హెచ్చరించారు. "ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే ఈ టెర్రర్ క్రియేట్ చేస్తున్నారు. ఈ అరాచకాల మాటున దోపిడీ భయంకరంగా సాగుతోంది" అని ఆరోపించారు.

## మహేశ్ గౌడ్ వి చిల్లర వ్యాఖ్యలు

బీఆర్ఎస్ మాజీ నేత, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తో హరీశ్ రావు రహస్యంగా భేటీ అయ్యారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిటీ నోటీసులు జారీ చేసిన తర్వాత ఈటల, హరీశ్ భేటీ అయ్యారని, అదే సమయంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తో ఫోన్ లో చర్చలు జరిపారని కూడా మహేశ్ గౌడ్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తాజాగా స్పందించారు. పీసీసీ చీఫ్ హోదాలో మహేశ్ గౌడ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నేరుగా ఎదుర్కోలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, ఇది సిగ్గుచేటని హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు."విలువలకు తిలోదకాలు ఇచ్చి, రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు నిజం అయిపోవు. పెళ్ళిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, మా పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను. ఇలాంటి ఆరోపణలు మానుకొని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్ కు సూచిస్తున్నాం" అంటూ హరీశ్ రావు 'ఎక్స్' లో పోస్ట్ పెట్టారు.

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

- మొదటి పేజి తరువాయి

సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## కవిత వ్యాఖ్యలపై స్పందించిన బండి సంజయ్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చుట్టూ జరుగుతున్న పరిణామాలు కేవలం కుటుంబ నాటకమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణలో "కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్" పేరుతో ఒక నాటకం నడుస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం "చార్‌పత్తా ఆట" సాగుతోందని, ఈ "కల్వకుంట్ల సినిమా"కు కాంగ్రెస్ పార్టీయే ప్రొడక్షన్ బాధ్యతలు చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాలేవు అన్నారు. కవిత అరెస్టు కాకుండా ఉండేందుకు, తమ పార్టీతో కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేశారు. అయితే, అవినీతికి పాల్పడిన ఆ పార్టీతో తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ కలవదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాత్రమే గతంలోనూ, ఇప్పుడు కూడా కలిసి పనిచేశాయని ఆయన పునరుద్ఘాటించారు.

### కోడెలు మృత్యువాత పడటంపై స్పందించిన బండి సంజయ్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో పెద్ద సంఖ్యలో కోడెలు మృత్యువాత పడటం బాధాకరమని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆలయ కార్యనిర్వహణాధికారితో (ఈవో) చర్చిస్తామని తెలిపారు. గోశాలలో ఉన్న కోడెల సంఖ్యకు అనుగుణంగా వసతులను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజన్న ఆలయానికి సంబంధించిన నిధులను మాజీ ముఖ్యమంత్రి ఇతర అవసరాలకు ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని బండి సంజయ్ విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధం ఇంకా కొనసాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని వ్యాఖ్యానించారు.

## జూన్ 4న ఢిల్లీకి సీఎం రేవంత్

- మొదటి పేజి తరువాయి

డిస్ట్రబెన్స్ ఉన్న జిల్లాల్లో అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. జూన్ 4న ఢిల్లీ వెళ్లనున్న ఈ ఇరువురు నేతలు ఈ సారి పీసీసీ కార్యవర్గం, కేబినెట్ లో ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీపై పూర్తి స్థాయి క్లారిటీతో వస్తారనే చర్చ ఉంది.

జూన్ ఫస్ట్ వీక్ లో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణ కేబినెట్ లో ఇప్పటి వరకు 12 మంది ఉన్నారు. ఇంకా ఆరుగురికి చాన్స్ ఉంది. దీని కోసం ఇప్పటికే ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు.

## నేటి నుంచి రేషన్ దుకాణాల్లోనే సరుకులు

రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో

తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులు అందించే చౌకధరల దుకాణాలను మూసివేసిందని పవన్ విమర్శించారు. "ఇంటింటికీ సరుకులు అందిస్తామని చెప్పి, రూ.1,600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. అయితే, ఇంటింటికీ ఇవ్వడం మానేసి, నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు" అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునేవారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

# కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి,

- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- మొక్క నాటిన మీనాక్షి నటరాజన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన, రెడ్డిపల్లి పిఎసిఎస్ డైరెక్టర్



**మే 31 ( సీ కే న్యూస్) చేగుంట:** నార్సింగి మండలం భీమ్రావుపల్లి గ్రామంలో ఇటీవల, కొంగల మల్లమ్మ. మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ డైరెక్టర్ గరిజాల కుమార్ కిష్ట రాములు ఇప్పకింది మహేష్ కొంగల రాజేష్ కిష్ట బాబు కాపు ప్రకాష్ కాపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

- కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 31,** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తుల కు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవి కుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయ వాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయ శాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు వీరేశం అన్నకు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. నకిరేకల్ శాసనసభ్యులు టైగర్ వేముల వీరేశం కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ వలిగొండ.



# కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల.

- పొంగులేటి, మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,** పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న "బునియాది కార్యకర్త సమ్మేళన్" కార్యక్రమాన్ని శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి,పి బలరాం నాయక్ లతోపాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో జరిపిన పారిశుద్ధ్య కార్యక్రమంలో, కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిపిన వన మహోత్సవ కార్యక్రమంలో,ఆదివాసీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రముఖులతో పాటు కొత్వాల పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన కొత్వాల

పాల్వంచ పర్యటనకు వచ్చిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను శాలువా బొకేలతో కొత్వాలతో పాటు



కాంగ్రెస్ నాయకులు సన్మానించారు

ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి,వైవెంకటేశ్వర్లు(ఏ డి ఈ ), కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత రెడ్డి, మాలోత్ కోటి నాయక్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో కూడా విద్యార్థులు రాణించాలి.



సెయింట్ పాల్ కరెస్పాండంట్ అబ్రహం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని సెంట్ పౌల్స్ స్కూల్ నందు గత నెల రోజులుగా నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాచలంలోని పలు ప్రాంతాలకు చెందిన 50 మంది బాల ,బాలికలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంట్ పౌల్స్ స్కూల్ కరస్పాండెంట్ అబ్రహం ఈ శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ బాల,బాలికలు నెలరోజుల పాటు సమయాన్ని వృధా చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు అభినందిస్తూ భవిష్యత్తులో పిల్లలు అంతా కూడా చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి కనబర్చా లని సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల నుండి తమను తాము రక్షించుకునేందుకు మార్షల్ ఎంతో ఉపయోగపడుతుందని బాల, బాలికలంతా సెలవులు రోజులే కాకుండా ఎల్లప్పుడు కూడా ఈ శిక్షణలో పాల్గొని మంచి ప్రతిభవంతులుగా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు

జిల్లా కుంగ్ ఫు మాస్టర్స్అసోసియేషన్ ఉపాధ్యక్షులు, శిక్షకులు హుస్సేన్ ఖాన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంపు మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి పి కాశీ హుస్సేన్ సంయుక్త కార్య దర్శులు రాజ, హరిబాబు ఆర్గనైజింగ్ కార్యదర్శి జి .సాగర్ సభ్యులు లీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# యోగసాధన వల్ల ఎన్నో ఉపయోగాలు



**మే 31 ( సీ కే న్యూస్) చేగుంట:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా,ప్రాణాయామం చేయించడం జరిగిందని ఆయుష్ యోగా కొచ్ కరణం శ్రీదేవి తెలిపారు.నెల రోజుల శిక్షణలో భాగంగా శనివారం నాడు చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా,ప్రాణాయామం మరియు వాటిని ప్రతి రోజూ ఆచరించడం వాళ్ళ మానవ శరీరానికి కలిగే ఉపయోగాలు తెలియచేయడం జరిగిందన్నారు.వాటిలో ముఖ్యంగా ప్రతి రోజు యోగను ఆచరించడం వల్ల మానవ శరీరంలోని 600 కండరాలు,202 ఎముకలు,72 వేల నాడులతో పాటు శరీరం లోని ముఖ్యమైన అవయాలైన గుండె,మెదడు,కాలేయం,ఊపిరితిత్తులు,కిడ్నీలు,అన్నవాహిక,( పేగుల తో పాటు అన్ని అవయవాలు మెరుగుపడి ఆరోగ్యంగా ఉంటారని,ప్రాణాయామం వలన ముఖవర్చస్సు తో పాటు ఏకాగ్రత పెరిగి నిత్య యవ్వనంగా ఉంటారని తెలిపారు.ప్రతి రోజూ యోగా చేయడం వలన షుగర్,రక్తపోటు,గుండె జబ్బులు,ఆస్తమా,మెదడుకు సంబంధించిన వ్యాధులతో పాటు ప్రతి వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు.యోగా,ప్రాణాయామం వలన రోగులు మందులు వాడవలసి అవసరం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, డిఆర్ మృదుల, డిఆర్ మనోహర్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు సంపతి, ఫహింపాష,రాజిరెడ్డి,వైద్య సిబ్బంది రాజేష్,నీలిమ,అనితా,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డే కార్యక్రమం పోతన్ పల్లిలో గ్రామాల్లో, మత బేధాలు ఉండవదు


మాసాయిపేట డిప్యూటీ తహసిల్దార్, వసంత

**మే 31, ( సీ కే న్యూస్) చేగుంట :** మాసాయిపేట మండల పరిదిలోని పోతాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద శనివారం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వద్ద మాసాయిపేట పి. వసంత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ,బిసి,ఇతర కులాల మధ్య తేడాలు బేధాలు రాకూడదన్నారు. చాయి, హోటల్లో, ఒకే గ్లాస్ విధానం ఉండకూడదన్నారు, గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాల్లోకి దైవ దర్శనానికి వచ్చే, ఎస్సీ, ఎస్టీ, వారిని ఎవరు కూడా అడ్డుకోకూడదన్నారు, ఒకే గ్రామంలో నివసించే ప్రజలందరూ, ఒకే ఉమ్మడి ప్రాంత ప్రజలుగా కుల, మత బేధాలు లేకుండా, ఏ రకమైన తేడాలు లేకుండా ఉమ్మడిగా జీవించాలని సూచించారు. కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామన్నారు,ధర్మం, స్వేచ్ఛ, అవకాశాలు అభ్యున్నతి అనేది కేవలం కొంతమందికి, కొన్ని వర్గాల వారికే వర్తించకుండా సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అవకాశాలు కల్పించేలా పౌరహక్కులు ఉన్నాయని తెలిపారు. కులం పేరుతో దూషణకు గురైన దళితులు, గిరిజనులు ప్రభుత్వ



కార్యాలయంలో తహశీల్దార్ కు, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. విచారణ చేపట్టిన అనంతరం నిరూపణ అయిన తర్వాత కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ధన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మెదక్ జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్, అడవి చైర్మన్ కారింగుల అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఎల్లం, శ్రీకాంత్, శేఖర్ రెడ్డి, శ్రీరాములు, కనకరాజు, సాయి, శేఖర్, అనిల్, చంద్రయ్య, మల్లయ్య, బిక్షపతి, అంజయ్య, పెంటయ్య, నరసయ్య పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నకు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

మునుగోడు శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ వలిగొండ.

# జర్నలిస్టుల సమస్యల పై పోరాడుదాం - జూన్ లో జరిగే ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** టి జె యు రాష్ట్ర కార్యదర్శి దశరథ

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ అన్నారు.

శనివారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ పాల్గొన్నారు.

అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రీడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ నెలలో హైదరాబాదులో జరిగే ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు.

జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులకు ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సుక్క అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కోశాధికారి భైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

● ఎస్ఐ మధు ప్రసాద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వాపురం ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ప్రమాదాలకు కారణమైతే కఠిన చర్యలు ఉంటాయని అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనాదారులు, మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా వాహనం నడిపినా, నంబర్ ప్లేట్ తొలగించినా కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని, మ ృతుడిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలానా నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నెంబర్‌తో పాటు తప్పుడు నంబర్లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారని, కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ ప్లేట్ గుర్తించకుండా, నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారన్నారు. వాహనా తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమ మాయుడు సంద్రుగు శ్రీకాంత్, ప్రజల సంక్షేమం నాధ్యేయం,



**మే 31 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, జన్మదినం సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు, వారు నిజంగా ఒక మంచి మనస్సు ఉన్న వ్యక్తి వారు చేసే సేవ స్వభావం మరియు ఇతర పట్ల కరుణ చూపుతారు వారు చేస్తున్న సేవపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం పరుస్తున్నారు ఆయన ఎల్లప్పుడు ఇతరులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటారు దయగల గుణం ఉన్న వ్యక్తి వారు ఎల్లపుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలి, నలుగురికీ సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటారు కాబట్టి వారు మరెన్నో విజయాలకు ముందడుగు వేసి,ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతూనారు ప్రజలు వారికి మంచి జరగాలని కోరుకుంటున్నారు, మరొకసారి కి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ తరపున, మరియు మండల నాయకులు వివిధ హెూదాలో ఉన్న నాయకులు గ్రామాల నాయకులు కార్యకర్తలు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,

# భద్రాచలం మదర్ తెరిసా డిగ్రీ కాలేజీలో ఎన్ ఎ ఎ సి క్వాలిటీ కంట్రోల్ కమిటీ పరిశీలన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**స్థానిక మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ భద్రాచలం నందు కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ ఎన్ ఎ ఎ సి క్వాలిటీ కంట్రోల్ విభాగం వారు పరిశీలించారు.

2005 సంవత్సరంలో స్థాపించిన మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ ఏజెన్సీలో గత 20 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దింది. ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంపొందించి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా మార్చుటకు ఎన్ ఎ ఎ సి క్వాలిటీ కంట్రోల్ ప్రమాణాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎ ఎ సి క్వాలిటీ కంట్రోల్ కమిటీ, కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు డైరెక్టర్ వెంకటరమణ కరస్పాండెంట్ ప్రభాకర్ అధ్యాపక బ ృందం పాల్గొన్నారు

# శ్రీ రాగా స్కూల్ పై బీసీ సంఘం సభ్యులు చేసిన ఆరోపణలు అన్ని అబద్ధాలే.

● శ్రీ రాగా స్కూల్ యాజమాన్యం మల్లారపు వరప్రసాద్ కవిత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 31.** కొత్తగూడెం మెదర బస్తి లోనీ శ్రీ రాగా స్కూల్ పై బీసీ సంఘం సభ్యులు చేసిన ఆరోపణలు అన్ని అబద్ధాలే అంటూ శ్రీ రాగా స్కూల్ మెనేజ్మెంట్ వర ప్రసాద్ , కవితలు వారి అభిప్రాయాన్ని తెలిపారు. శ్రీ రాగా స్కూల్ గురించి వివరణ ఇచ్చారు. అదేమంటే శ్రీ రాగా స్కూల్ మాస్టర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నడుస్తుందని, ఈ సొసైటీ 2008 లో రిజిస్ట్రేషన్ చేయించామని, రిజిస్ట్రేషన్ నెంబర్ 251 గా నమోదు అయ్యిందని, అంతేగాక శ్రీ రాగా స్కూల్ పెరుమీద 2010 లో ప్రభుత్వ గుర్తింపు పొందితిమని ప్రభుత్వ గుర్తింపు నెంబర్ 5615/బి1/2010 గా ఉందని, మరలా 2020 లో ప్రభుత్వ గుర్తింపును రెన్యువల్ చేయించితిమని, శ్రీ రాగా స్కూల్ కి 2030 వరకు ప్రభుత్వ పర్మిషన్ వుందని చెబుతూ ఈ విషయాలన్నీ తెలుసుకోకుండా బీసీ సంఘం అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరియైన పద్ధతి కాదన్నారు.

అంతే కాక శ్రీ రాగా స్కూల్ బిల్డింగు వారిదే అని వారు మాకు 10 సం..లు లీజు కి అగ్రిమెంట్ చేసి మళ్ళీ ఇప్పుడు వేరే వారికి ఈ బిల్డింగు ను 5 సం.లీజుకు ఇచ్చారు.అందు వలన ఇతని పై సివిల్ మరియు క్రిమినల్ చేరియాలకు ఆల్ రెడీ ప్రయత్నాలు జరుగు చున్నాయి అని వరప్రసాద్ ఆన్నారు.ఈ బీసీ సంగం అధ్యక్షులు వేరే కొందరు అతీత శక్తులతో కలిసి ఇటువంటి మోసాలు చేస్తున్నారని వారి పై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.అంటూ

శ్రీ రాగా స్కూల్ కు అన్ని పర్మిషన్లు గుర్తింపులు వున్నాయని క్రొత్తగా అడ్మిషన్స్ తీసుకుంటున్నామని, పెరెంట్స్ ఇటువంటి అసత్య ప్రచారం ను నమ్మ వద్దని వారన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేత.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుని ఔదార్యం తమ కుమారుడు టాటా లాల్ పుట్టినరోజు సందర్భంగా వితరణ కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ కు చెందిన మాలోత్ క ృష? గత కొంతకాలంగా కోలుకోలేని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆయనకు భార్య పద్మ, ఇద్దరు పిల్లలు అక్షయ, ఆకాష్ విషయం తెలుసుకున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు, మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ అనసూర్య దంపతుల కుమారుడు టాటా లాల్ పుట్టినరోజు పురస్కరించుకుని శనివారం నాడు మాలోత్ క ృష? ఇంటికి చేరుకొని బియ్యం, పండ్లు, నిత్యవసర వస్తువులను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ మాలోత్ క ృష? తీవ్ర అనారోగ్యంతో వైద్యానికి కుటుంబ ఖర్చులకు, పిల్లల చదువులకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తన శక్తి మేరకు తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా కొంత మేరకు తోడ్పాటు అందించగలిగారని దాతలు ముందుకు రావాలని మానవత్వం చాటుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి సేవా సమితి సూర్తీతో టాటా లాల్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆదివాసి గ్రామాలలో నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు నిరుపేదలకు తమ శక్తి మేరకు ఎంతో కొంత సామాజిక సేవ నిర్వహిస్తున్నానని కష్టాల్లో ఉన్న వారి ఆదుకునేటందుకు మనం వంద రూపాయలు ఖర్చు పెడితే అంతకుమించి మనకు లబ్ధి చేపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టాటా లాల్ కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంగోత్ శేఖర్, లక్ష్మి, అనసూర్య టాటా లాల్ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.




● ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు.

● సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 31,**కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో కొత్తగూడెం ఏరియా 3 ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళి ఇంధనశాఖ భట్టి విక్రమార్క మల్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్ మే 31 శనివారము రోజున ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంబించడం జరిగింది.ఈ సంధర్భముగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖా మాత్యులు భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రానికి తల మానికం అని ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివ ృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు.సింగరేణి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.సింగరేణి ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ రోజు ఎంతో ఆనందకరమైన రోజు. సింగరేణి అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఉంటుందన్న భరోసా నింపేందుకు ఈ రోజు ముఖ్య అతిథిగా విచ్చేసి న ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు కి సింగరేణీయులందరి తరుపున క ృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2 వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది ఉపాధికి బాటలు వేస్తోంది.సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉంది. కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోంది. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందింది. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు.

శనివారం కొత్తగూడెం 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లకు దాదాపుగా 7.66 కోట్ల వ్యయంతో నిర్మించమని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖ భట్టి విక్రమార్క మల్లుతో పాటు కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు వైరా శాశన సభ్యులు రాందాస్ మాలోత్ కొప్పుల రాజు, ఎస్సి %డ% ఎస్టి, ఓబిసి నేషనల్ కొర్దినేటర్, సింగరేణి సి%డ%ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, భద్రాద్రి జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజు, ఐపిఎస్ డైరక్టర్(ఈ%డ%ఎం) డి.సత్యానారాయణ రావు , డైరక్టర్(ఆపరేషన్ ) ఎల్.వి. సూర్యనారాయణ , డైరెక్టర్(పా), (పి%డ%పి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ శ్రీబి.జనక్ ప్రసాద్, సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి. రాజీవ్ కుమార్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారులు, పోలీస్ సిబ్బంధి, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పల్లెపాడు గ్రామానికి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన

మాజీ ఆలేరు శాసనసభ్యురాలు శ్రీమతి గొంగడి సునీత మహేందర్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్ మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కొత్తపల్లి పెంటయ్య గారి మాత ృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఇటీవల కాలుకి గాయం అవడంతో శాస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగ ృహంలో విశ్రాంతి తీసుకుంటున్న చెన్నూరు నరసింహా ని మరియు కిడ్నీ స్టోన్స్ ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సుంకరి సురేందర్ ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఆత్మకూర్ మండల అధ్యక్షులు బీసీ చందర్, గ్రామశాఖ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పర్శరాములు, నర్సింహా, కనకయ్య, శ్రీను, సురేందర్, జానీ, టీ ఆర్ ఎస్ వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు..

# 35 వ వార్డ్ పరిధిలో సమస్యలను తీరుస్తానని హామీఇచ్చిన విల్లూరి




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 31** : విశాఖ దక్షిణ నియోజకవర్గ 35 వ వార్డ్ పరిధిలో శానిటేషన్ సిబ్బంది పలు సమస్యలు పై వార్డు 35 వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ విల్లూరి భాస్కరరావు ని కలిసి వారి సమస్యలను వివరించడం జరిగినది సమస్యలను విన్న విల్లూరి భాస్కరరావు సానుకూలంగా స్పందించి అతి తొందరలో వారి సమస్యలను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

# టిజేఎఫ్ రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన జర్నలిస్టులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు (ఎం) : హైదరాబాదులోని జలవిహార్ లో జరిగిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 సంవత్సరాల వేడుకలలో భాగంగా నిర్వహించిన సభకు శనివారం ఆత్మకూరు (ఎం) మండల జర్నలిస్టులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ( %ఎ%-143) మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రేగోటీ పాండు రంగం, చెరుకు మల్లేష్, లోడీ భాస్కర్, కడిగళ్ళ వెంకటేష్,మల్లం నవీన్, గాడిపల్లి ఉదయ్ కుమార్,మామిడి ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు మృత్యువు ను దగ్గర చేస్తుంది



**అమలాపురం సికె న్యూస్ ప్రతినిధి:**ఏటా కోటి మంది పొగాకు ఉత్పత్తులు వినియోగం వల్ల దేశంలో మర ణిస్తు న్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించడం ఆందోళనకరమైన విషయం అని అమలాపురం నడిపూడి వాకర్స్ క్లబ్ జాలివాకర్, శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ తెలుగు లెక్చరర్, నడక కవి డాక్టర్ నల్లా నరసింహమూర్తి అన్నారు ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం అమలాపురం డాబా గార్డెన్స్ లో నడిపూడి వాకర్స్ అండ్ లాఫింగ్ క్లబ్, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ, కోనసీమ రచయితలసంఘం ఆధ్వర్యంలో పొగ మత్తుకు చిత్తు కాకు ఆరోగ్యానికి ధూమపానానికి దూరంగా ఉండు అనే అంశంపై నరసింహమూర్తి ప్రసంగించారు. పొగాకు తాగడం అంటే జీవితానికి పొగ బెట్టు కోవట మే నని ఆయన హెచ్చరించారు. సిగరెట్ తాగడం వల్ల గుండె ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులతో పాటు క్యాన్సర్ డయాబెటిస్ ఆస్తమా వంటి వ్యాధులు వస్తాయని అందుకే ధూమపానానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆయన అన్నారు.

సిగరెట్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం నూటికి నూరు శాతం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే పొగ తాగే ఎవరికన్నా పొగను పీల్చే వారికి తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అందుకే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అందుకే ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అందుకోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని డాక్టర్ నరసింహమూర్తి కోరారు.

సభకు నడిపూడి వాకర్సు క్లబ్ అధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బి.వి. వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ పొగ తాగే వారికి గుండె జబ్బులు తో పాటు పక్షవాతం వంటి వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని అందుకే ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులు చుట్ట బీడీ గుట్కా ఖైనీలు వంటి వాటిపై పట్ల అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని కోరారు.

అనంతరం జరిగిన" ధూమపానానికి దూరంగా ఆరోగ్యానికి దగ్గరగా..."అనే అంశంపై జరిగిన కవి సమ్మేళనం లో డాక్టర్ నల్లా నరసింహమూర్తి, డాక్టర్ బి వి.వి .సత్యనారాయణ, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, పసలపూడి సతీష్, కడలి సత్యనారాయణ, కడలి రామకృష్ణారావు,

దొడ్డి సత్యవేణి కవితా గానం చేశారు.

# పెన్షన్లు సద్వినియోపరుచుకోండి..

**ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు..**



**చోడవరం సికె న్యూస్ ప్రతినిధి:మే 31:** ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న పెన్షన్లను సద్వినియోపరుచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. శనివారం చోడవరంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ద్వారకా నగర్ లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వీటిలో చోడవరం పంచాయతీ పరిధిలో 3371 పెన్షన్ ఉండగా వాటి నిమిత్తం ఒక కోటి 63 లక్షలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. అలాగే చోడవరం మండలంలో

12వేల 858 పెన్షన్ లో ఉండగా వాటిని నిమిత్తం ఐదు కోట్ల 34 లక్షలు పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. నియోజవర్గంలో గల నాలుగు మండలాల్లో కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఆంజనేయులు,వార్డ్ మెంబర్ టి.శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ, పార్టీ నాయకులు దేవరపల్లి.వెంకటఅప్పారావు, సకురు. కోటేశ్వరరావు, మల్లి బాబు, బాలి బోయిన దేవుళ్ళు,తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం గోడ పత్రికను ఆవిష్కరించిన వైసిపి ముఖ్య నాయకులు.



**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి: మే 31:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 4న చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వైసిపి ముఖ్య నాయకులు స్థానిక రింగ్ రోడ్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు , అనకాపల్లి నియోజవర్గ పార్లమెంట్ పరిశీలకులు కరణం ధర్మశ్రీ , పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అన్నం రెడ్డిఅదీప్ కుమార్ , పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులు , నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ పెట్ల ఉమాశంకర్ గణేష్ , అనకాపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శోభ హైమావతి , అరకు నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ , రాష్ట్ర మాజీ ఇలాండ్ వాటర్ వేవ్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మలసాల కుమార్ రాజా , జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత , అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 83వార్డు కార్పొరేటర్ జాజుల రమేష్ ,80వార్డు ఇంచార్జ్ కే. ఎం .నాయుడు ,కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ , అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందా, కసింకోట ఎంపీపీ కలగా గున్నాయా నాయుడు , మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ , స్థానిక వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -31:**భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు.

ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి.....



- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లును తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే 31:**రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదాన కార్యక్రమం బాట పట్టిన కాంగ్రెస్ నేతలు





- మంత్రి పొంగులేటి , తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ , ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి , పోరిక బలరాం నాయక్ ,ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్ మరియు ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు


**సికె న్యూస్ ప్రతినిధి:**పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో శ్రమదాన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ , ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి , మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు,ఆదివాసి జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గ్రామం నుండి మరో గ్రామం, ఒక పట్టణం నుండి మరో పట్టణం వరకు ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను రక్షించేందుకు, మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే పిలుపు మేరకు శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ఇబ్బంది కలగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం. వెంకట్రావు , ఆదివాసి కాంగ్రెస్ శిక్షణా కార్యకర్తలు, నాయకులు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలసాల కుమార్ రాజాని ఘనంగా సన్మానించిన వైసిపి ముఖ్య నాయకులు.

**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి: మే 31:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా నియమింపబడిన అనకాపల్లి నియోజవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సోదరుడు మలసాల కుమార్ రాజాని వైసిపి ముఖ్య నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజవర్గ పార్లమెంట్ పరిశీలకులు కరణం ధర్మశ్రీ , పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అన్నం రెడ్డిఅదీప్ కుమార్ , అనకాపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు శోభ హైమావతి, అరకు నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ , అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు , 83వార్డు కార్పొరేటర్ జాజుల రమేష్ తదితర నాయకులు కుమార్ రాజాని పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు



## రాజకీయాల్లో ఏక్ నిరంజన్...



బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత కాక మామూలుగా లేదు. నిజమే రక్త సంబంధం.. ఆప్యాయతలు.. రాఖీ పండగలు.. ఇవన్నీ ట్రాష్. రాజకీయాలలో పదవులు, అధికారం, ఆధిపత్యమే ముఖ్యం. తెలుగు రాష్ట్రాల్లో ఇది మరోసారి రుజువయింది. అధికారంలో ఉన్ననాళ్లు కలసి మెలిసి ఉన్నట్లు లేనిపోని ప్రేమలు పంచుకున్న వారే అధికారం కోల్పోయిన తర్వాత పగ పెంచుకుంటున్నారు. మరి తేడా ఆస్తుల వల్ల వచ్చిందా? లేదా పార్టీలో తమకు కూడా పార్ట్ నర్ షిప్ ఇవ్వాలని కోరుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందన్నది తెలియదు కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇది సర్వసాధారణమయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లు విడిపోయిన తర్వాత జరుగుతున్న ఈ పరిణామాలు రెండు పెద్ద కుటుంబాలను నడిరోడ్డు మీదకు నెట్టేశాయి. అక్కడా .. ఇక్కాడా సేమ్ పాలిటిక్స్.. కాకుంటే క్యారెక్టర్ యాక్టర్లు వేరు. పొలిటికల్ సీన్ మాత్రం సేమ్ టు సేమ్. ఒకరు కొన్ని దశాబ్దాల పాటు పోరాడి.. చివరకు పార్టీని అధికారంలోకి తెచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం. అదే సమయంలో తెలంగాణ కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించి తెచ్చిన కేసీఆర్ కుటుంబం. ఇద్దరు నేతలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. వారి పోరాటం అందరికీ స్ఫూర్తి. ఎందుకంటే అసమాన్యమైన ఘనతను సాధించి చరిత్ర సృష్టించారు. అయితే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రాజకీయంగా ఇబ్బందుల పడుతున్న వేళ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పదేళ్ల పాటు కాంగ్రెస్ ను అధికారంలోకి తేగలిగారు. ఇక రాదు రాదు అనుకుంటున్న తెలంగాణ ను తెచ్చిన కేసీఆర్ కూడా బీఆర్ఎస్ ను దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉంచారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోయినా అన్నా చెల్లెళ్లయిన జగన్, షర్మిల మధ్య విభేదాలు తలెత్తలేదు. జగన్ జైలుకు వెళ్లినప్పుడు షర్మిల పార్టీ వ్యవహారాలను చూసుకోవడమే కాకుండా పాదయాత్ర కూడా చేశారు. 2019 ఎన్నికలలో అధికారం వచ్చిన తర్వాత మొదలయిన అన్నా చెల్లెళ్ల మధ్య విభేదాలు2024 లో ఓటమి తర్వాత విడిపోయే పరిస్థితికి తలెత్తాయి. జగన్, వైఎస్ షర్మిల మధ్య రాజకీయ వైరుధ్యమే కాదు. ఆస్తి తగాదాలు కూడా తోడవ్వడంతో ఇద్దరూ ఉప్పు నిప్పులా తయారయ్యారు. ఇద్దరి దారులు వేరు అయ్యాయి. తండ్రి వైఎస్ మరణం తర్వాత తల్లి విజయమ్మ ఎటూ తేల్చుకోలేని స్థితిలో చివరకు కూతురు పంచన చేరిపోయారు. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అన్నాచెల్లెళ్లయిన వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఇద్దరు వేర్వేరు పార్టీల్లో ఉంటూ అధికారం కోస ప్రయత్నిస్తున్నారు. జగన్ ను ఓడించడమే లక్ష్యంగా గత ఎన్నికల్లో షర్మిల పనిచేశారంటే ఇక వారు కలవడం అనేది కుదరదన్నది స్పష్టమయింది. ఇక తాజాగా తెలంగాణలోనూ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటంతో పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. కేటీఆర్ రాష్ట్ర మంత్రిగా, కవిత నాడు ఎంపీగా ఢిల్లీ రాజకీయాలకు పరిమితమయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో కవిత ఎంపీగా ఓడిపోవడంతో పాటు 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో అన్నా చెల్లెళ్ల మధ్య గొడవలు తారా స్థాయికి చేరుకున్నాయి. కవిత నేరుగా కేటీఆర్ ను విమర్శిస్తూ మాట్లాడుతున్నారంటే ఆమె టార్గెట్ అన్న అని అర్థమవుతుంది. అన్న తనను తండ్రికి దూరం చేస్తున్నారని, పార్టీలో తనకు, తన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడానికి సోదరుడు కేటీఆర్ కారణమని నమ్ముతున్నారు. అందుకే ఆమె బరస్ట్ అవుతున్నారు. ఇక వీరిద్దరూ కలసి నడిచేది కాదన్నది నేడు కవిత చేసిన వ్యాఖ్యలతో అర్థమయింది. కేసీఆర్ కళ్ల ముందే కూతురు, కొడుకు కొట్లాట ఆయనకు మాత్రం తలనొప్పిగా తయారయిందనే చెప్పాలి. మొత్తం మీద అన్నా చెల్లెళ్ల ఆధిపత్య పోరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

## ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్...

కడపలో నిర్వహించిన మహానాడు చివరి రోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం చేశారు. సాధారణంగా చంద్రబాబు మైకు పట్టుకుంటే వదిలే రకం కాదన్న భావన ఉంది. ఈ దఫా కూడా అదే జరిగింది. అయితే.. ఈ సారి మైకు పట్టుకుని గంటల తరబడి ఆయన ప్రసంగించినా.. మెరుపులు కురిపించారు. ప్రజల్లో అభివృద్ధి బీజాలు వేశారు. దీంతో కృతకంగా సాగుతుందని ముందు అనుకున్నా.. చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది.మరీ ముఖ్యంగ ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనే నినాదాన్న అందుకుని చంద్రబాబు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తద్వారా ఆయన ఎవరిని హెచ్చరించారో.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు మోడీ చెక్ పెట్టారని.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ ద్వారా ఆర్థిక నేరస్తులను ఏరేస్తామని ఆయన శపథం చేశారు. ఇది మంచి పరిణామమే. అయితే.. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న.పైకి ఎన్నయినా చెప్పుకోవచ్చు. కానీ, ఎన్నికల విషయానికి వస్తే.. ప్రతి ఐదేళ్లకు ఎన్నికల ఖర్చు పెరుగు తూనే ఉంది. ఎక్కడా ఎవరూ తక్కువగా ఖర్చు చేస్తున్న దాఖలు కనిపించడం లేదు. అసెంబ్లీ నియోజక వర్గంలో 30 కోట్లు ఖర్చు పెట్టడం మంచి నీళ్ల ప్రాయంగా మారిన నేటి ఎన్నికల రాజకీయాల్లో క్లీన్ పాలిటిక్స్ అనే మాట.. వినేందుకు బాగానే ఉన్నా.. చేసేందుకు మాత్రం అడ్డంకులు సొంత పార్టీలోనే వినిపిస్తున్నాయి. తమకు డబ్బులు ముట్టలేదని.. తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికల వేళ.. దాడులు చేసిన ఓటర్లు దీనికి ఉదాహరణ.ఒకవేళ.. తాను చెబుతున్న ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌ను ప్రత్యర్థుల వరకే పరిమితం చేయాలని అనుకుంటే.. అది సాధ్యం కావొచ్చు. కానీ.. సొంతపార్టీ పరిస్థితిని అంచనా వేసుకుంటే.. మాత్రం ఇది చేయలేక పోవచ్చు. అప్పుడు మళ్లీ చంద్రబాబుకు ఎదురు ప్రశ్నలు.. సవాళ్లు కూడా ఎదురవుతాయి. కాబట్టి.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనేది పైకి చెబుతున్నంత ఈజీ కాదు.రాజకీయాల్లో నాయకులు ఉంటారు. వారికి ప్రత్యర్థులు కూడా ఉంటారు. అయితే.. ఎవరు ఎలాంటి వారు? అనేది తెలుసుకోవడం నాయకులకు.. పార్టీలకు కూడా తెలియాల్సి ఉంది. ఈ విషయంలో చాలా మంది నాయకులు తప్పులు చేస్తుంటారు. అందుకే.. వెనుకబడి పోతుంటారు. కానీ.. ఈ వ్యవహారంలో రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో చంద్రబాబు స్టయిల్ వేరు. ఆయన దూకుడు వేరు. ఒకరకంగా చెప్పాలంటే.. చంద్రబాబు విశ్వరూపమే వేరు.ఈ విషయాన్ని జగన్ అంచనా వేయలేకపోతే.. పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోతుందని పరిశీలకులు చెబుతున్నారు. చంద్రబాబు అంటే.. కేవలం నాయకుడు.. ఒక పార్టీ అధినేతగానే కాదు.. ఆయన ప్రజలను తనవైపు తిప్పుకోవడంలో దిట్ట. ప్రచారం చేయడంలో స్కాలర్. ప్రజలను మలుపుతిప్పుకొనే వ్యూహాలు వేయడంలోనూ.. ఆయన నెంబర్ 1. ఇది 2014, 2024 ఎన్నికల్లోనూ.. చంద్రబాబుకు కలిసి వచ్చింది. ఆయన దూకుడు, ప్రచారం వంటివి కలిసివచ్చాయి.అంతేకాదు.. రాజకీయాల్లో కావాల్సిన మరో కీలక అంశం ం పదిమందిని పోగు చేయడం. ఈ విషయంలోనూ చంద్రబాబు సక్సెస్ అయ్యారు. గత తన పాలనలో మేలు జరిగిన వారిని ముందుండి నడిపించారు. వారందరిని ఏకమయ్యేలా చేశారు. సొంత ఖర్చులు పెట్టుకుని ముందుకు ఉరికేలా చేశారు. నాయకులకు నిర్ణీత లక్ష్యాలు విధించారు. ఫలితంగా భారీ ప్రచారం.. భారీ యూటర్న్‌లు 2024లో స్పష్టంగా కనిపించాయి. మరీ ముఖ్యంగా ప్రత్యర్థి లోపాలను తెలుసుకోవడంలోనూ చంద్రబాబు సక్సెస్ అయ్యారు.ఇప్పుడు ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. వైసీపీ అధినేత జగన్‌కు పార్టీ వర్గాల నుంచి అందిన నివేదికల్లో ఓ కీలక నాయకుడు.. ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రచార వ్యూహంలోనూ.. పార్టీని ప్రజలకు చేరువ చేయడంలోనూ.. జీరో నుంచి ప్రారంభించాలని 2024కు ముందు చంద్రబాబు ఇదేపని చేశారని ఆయన వెల్లడించారు.

# సర్వే బాట పట్టిన పవన్

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేసినా కొన్ని గణాంకాలు, పద్ధతులు పాటిస్తారు. ప్రతి విషయంలో ప్రజల నుంచి సంతృప్తిని కోరుకుంటారు. చివరికి మద్యంపైనా ఆయన సంతృప్తి పాళ్లను లెక్కించుకున్నారు. అంటే ఇది తప్పుకాదు, ప్రజల అభిప్రాయాలను అన్ని విషయాల్లోనూ తెలుసుకునే ప్రక్రియ. తద్వారా ప్రభుత్వ విధానాలను సమీక్షించి, అవసరమైతే మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును కూడా చంద్రబాబు అంచనా వేస్తూనే ఉన్నారు.ప్రజల అభిప్రాయాల మేరకు మార్పులు చేసుకుంటూ పాలనపై సంతృప్తిని సాధిస్తున్నారు. ఈ పరంపరలోనే కూటమి పార్టనర్ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సర్వేలు చేపడుతున్నారు. తన పార్టీ తరఫున ఆయనతో పాటు ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారికి అప్పగించిన శాఖలు సహా తానే చూస్తున్న మూడు నాలుగు శాఖలలో అధికారుల పనితీరును తెలుసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? తాము ఏమి చేస్తున్నారు? అన్న విషయాలను సర్వే రూపంలో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.తద్వారా ప్రజలకు%–%పాలనకు మధ్య తేడాలు ఉంటే వాటిని అరికట్టేందుకు, మరింత మంచి పాలనను అందించేందుకు అవకాశం ఉందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టారు. మంత్రులుగా ఉన్న ముగ్గురిని తీసేస్తే, జనసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో నలుగురు నుంచి ఐదుగురి వ్యవహారం వివాదంగా మారిందని జనసేన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. వ్యక్తిగతంగానే కాకుండా కూటమి పరంగా కూడా ఈ అంశాలు సమస్యలుగా ఉన్నాయి.కూటమి పార్టీలతో కలిసిపనిచేయకపోవడం, స్థానిక నాయకులతో సంబంధాలు లేకపోవడం, నియోజకవర్గంలో ఆధిపత్య రాజకీయాలు వంటి అంశాలు జనసేన నేతల దృష్టికి వెళ్లాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కళ్యాణ్ లో



కనిపిస్తుంది.అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కళ్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజకవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు.ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కళ్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఆ 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై జనసేన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా విమర్శలు వస్తున్న ఎమ్మెల్యేలు, కలిసిపనిచేయని ఎమ్మెల్యేలు కూడా మార్పు దిశగా తమను తాము మార్చుకుంటారని అంచనా వేస్తున్నారు. మరి ఈ సర్వేలో ఏం జరుగుతుందో చూడాలి.

# వంశీ స్థానంలో పంకజశ్రీ


టీడీపీ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచి.. ఆ తర్వాత అధికార వైసీపీ పంచన చేరి లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ ప్రస్థానం ముగిసిందన్న వాదనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. నిన్నటి దాకా అసలు రాజకీయం అంటేనే ఏమిటో తెలియకుండా%ొ% బయటి ప్రపంచానికే కనంపించకుండా ఉండిపోయిన ఆయన సతీమణి పంకజశ్రీ ఇప్పుడు ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధమైపోయారన్న వార్త మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మేరకు శనివారం జరగనున్న గన్నవరం వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశానికి మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పంకజశ్రీ కూడా హాజరు కానున్నారని, ఇందులోనే పంకజశ్రీ తన రాజకీయ రంగప్రవేశాన్ని ప్రకటిస్తారని సమాచారం.గన్నవరం నియోజకవర్గంలో ఏడాదిగా అసలు వైసీపీ కార్యక్రమాలే జరిగిన దాఖలా లేదు. 2024 ఎన్నికల్లో తనతో పాటు వైసీపీ కూడా చిత్తుగా ఓడటంతో గన్నవరం వదిలిన వంశీ నియోజకవర్గం వైపే చూడలేదు. తాజాగా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయనను పోలీసులు హైదరాబాద్ వెళ్లి మరీ అరెస్టు చేసి విజయవాడ తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను బెజవాడ జిల్లా జైలుకు తరలించారు. వంద రోజులకు పైగా వంశీ ఈ జైల్లోనే ఉంటున్నారు. అయితే అప్పటికే పలు అనారోగ్య సమస్యలు ఉన్న వంశీ%ొ% జైలు జీవితం కారణంగా మరింత అనారోగ్యానికి గురయ్యారు. గుర్తు పట్టలేనంతగా ఆయన మారిపోయారు. జైలు నుంచి బయటకు వచ్చినా వంశీ రాజకీయాల్లో యాక్టివ్ గా పాలుపంచుకుంటారా? అన్న దానిపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి.వంశీ ఆరోగ్య పరిస్థితి, ఆయనపై నమోదై ఉన్న కేసులు, వాటి తీవ్రత తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన వైసీపీ అధిష్ఠానం వంశీ స్థానంలో పంకజశ్రీని రంగంలోకి దించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని వంశీతో పాటు పంకజశ్రీకి చెప్పిన పార్టీ పెద్దలు%ొ% వారిని అందుకు ఒప్పించినట్లు సమాచారం. అయితే ఈ ప్రతిపాదనకు వంశీ తొలుత ఒప్పుకోకున్నా%ొ% ప్రస్తుత పరిస్థితులను ఆయన ముందు పెట్టగా అయిష్టంగానే ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక పంకజశ్రీ తన భర్తను కేసుల నుంచి కాపాడుకునేందుకు తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఒక్కటే మార్గమన్న వైసీపీ నేతల వాదనలతో ఏమాత్రం ఆలోచించకుండానే ఒప్పేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యావంతురాలైన పంకజశ్రీకి రాజకీయాలు కొత్తే అయినా.. పార్టీ మద్దతు ఉంటే రాణించే అవకాశాలున్నట్లు

విశ్లేషణలు సాగుతున్నాయి.వంశీని రిటైర్డ్ హర్ట్ చేసి%ొ% పంకజశ్రీని రంగంలోకి దింపే దిశగా వైసీపీ కూడా భారీ వ్యూహాన్నే రచించినట్టు సమాచారం. 2024 ఎన్నికలు ముగిసిన నాటి నుంచి గన్నవరంలో వైసీపీ పేరే వినిపించడం లేదు. అసలు పార్టీ కార్యాలయం తలుపులు తీస్తున్నారో, లేదో కూడా తెలియదు. వంశీతో పాటు ఆయన ముఖ్య అనుచరులంతా కేసుల్లో ఇరుక్కుని అరెస్టు కావడమో..లేదంటే పరారీలో ఉండటమో చేస్తున్నారు. ఈ కారణంగా అసలు వైసీపీ మాటే గన్నవరంలో వినిపించడం లేదు. ఇలాంటి క్రమంలో వంశీ అనుచర గణమంతా ఇప్పటికే టీడీపీ బాట పడుతున్నారు. ఈ వలసలను ఆపాలంటే%ొ% నియోజకవర్గంలో ఎవరినో ఒకరిని రంగంలోకి దించాలి. అది వంశీ కుటుంబం నుంచి

ఆయన సతీమణి పంకజశ్రీ అయితే మరీ మంచిదన్న వాదనతోనే ఈ వ్యూహం రచించినట్లుగా తెలుస్తోంది.

# చంద్రబాబు మార్క్ వ్యూహం

చంద్రబాబు. ఆయన మార్క్ అభివృద్ధే వేరు. పొలిటికల్ వ్యూహాలే సెపరేటు. 35 ఏళ్ల రాజకీయ అనుభవం, అంతకు మించి అడ్మినిస్ట్రేషన్ స్కిల్స్‌తో ఎప్పుడేం చేయాలి..ఎప్పుడు ఏ డెసిషన్ తీసుకుంటే బాగుంటుందో ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియదేమో. అంతలా స్ట్రాటజీ ప్లే చేసి వర్కౌట్ చేస్తూ వస్తుండటం బాబు స్పెషాలిటీ. అడ్మినిస్ట్రేషన్, కమ్యూనికేషన్స్ విషయంలో చంద్రబాబుకు తిరుగులేని బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఇప్పుడు మరోసారి ఆల్ ఇండియా లెవెల్‌లో ఆయన చక్రం తిప్పుతున్నారు.కేంద్రంలో బీజేపీకి 240 సీట్లే రావడంతో..మిత్రపక్షాలపై ఆధారపడి సంకీర్ణ ప్రభుత్వం నడుస్తోంది. దాంతో టీడీపీకి ప్రాధాన్యం పెరిగింది. చంద్రబాబు చెప్పిందే వేదం అనే పరిస్థితి. ఆయనే కింగ్ మేకర్ అయినట్లు మారింది రాజకీయం. అయినా ఆయన ఏ మాత్రం లైన్ దాటడం లేదు. తన అవసరం ఉందన్న స్థాయి డిమాండ్లు కూడా చేయట్లేదు. బీజేపీతో, మోదీతో సఖ్యతతో ఉంటూ..ఏపీ అభివృద్ధికి స్ట్రాంగ్ పునాదులు వేస్తున్నారు.తన పార్టీకి పదవులు, తన రాజకీయ అవసరాల కంటే..నమ్మి అధికార మిచ్చిన ప్రజల ఆశలు నెరవేరాలంటే..కేంద్రం నుంచి నిధులు రావాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారు చంద్రబాబు. అందుకే నో ఇగోస్..ఓన్లీ డెవలప్‌మెంట్ పాలసీ అంటూ ముందుకెళు తున్నారు. మహానాడు వేదికపై మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించడం కూడా ఆయన మార్క్ స్ట్రాటజీ అంటున్నారు. నిజానికి మహానాడు అనేది టీడీపీ పార్టీ పండుగ. అయినా ఆ వేదిక కూటమి ప్రస్తావన తెస్తూ..మోదీ పాలనను పొగిడి..కూటమి అవసరాన్ని..ఏపీ అభివృద్ధి కోసం మోదీతో కలిసి పనిచేస్తున్న తీరును చెప్పకనే చెప్పారు



చంద్రబాబు.రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ ఆర్థిక ప్రయోజనాలు సాధించడమే లక్ష్యంగా..చంద్రబాబు కేంద్రంతో లావాదేవీల తరహా సంబంధాన్ని నడుపుతున్నారనేది ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. గతంలో యునైటెడ్ ఫ్రంట్, వాజ్‌పేయి ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిచ్చిన అనుభవం, తనకున్న పరిపాలనా దక్షతతో..ఏపీకి నిధులు తెస్తున్నారు. బీజేపీ మద్దతు లేకున్నా ఏపీలో నెగ్గుకురాగల సామర్థ్యం చంద్రబాబుకు ఉన్నప్పటికీ, కేంద్రంతో సయోధ్యకే ఆయన ప్రాధాన్యమిస్తుండడానికి కారణం రాష్ట్ర అభివృద్ధి ఎజెండానే అంటున్నారు.అదే ఎన్డీయే కూటమిలో ఉన్న నితీశ్ కుమార్ వ్యక్తిగత రాజకీయ అవసరాల కోసమే కేంద్రాన్ని, బీజేపీని వాడుకుంటున్నారన్న చర్చ ఉంది. బాబు మాత్రం అందుకు భిన్నంగా..బీజేపీకి దగ్గరగా..ఏపీ ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా వ్యవహరిస్తున్నారన్న ఒపీనియన్స్ ఉన్నాయ్. 2024 జూన్‌లో ఎన్నికల ఫలితాలు వచ్చాక చంద్రబాబు ఢిల్లీ వెళ్లే వరకు ఆయన స్టాండ్ ఏంటో క్లారిటీ లేక పొలిటికల్ సస్పెన్స్ కంటిన్యూ అయింది. మోదీనే తమ నాయకుడని చెప్పి..అన్ని ఊహాగానాలకు తెరదించి ఇప్పటికీ అదే స్టాండ్ మీద ఉన్నారు చంద్రబాబు. మహానాడులో కేంద్రమంత్రి పెమ్మసాని చెప్పినట్లు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు రాబట్టడంలో కూడా తన మార్క్ చూపిస్తున్నారు టీడీపీ అధినేత.అడ్మినిస్ట్రేషన్ బాగా తెలిసిన బాబుకు..ఢిల్లీ స్థాయిలో ఏపీకి సంబంధించిన ప్రయోజనాలను ఎలా పొందాలో వ్యూహాత్మక ప్లాన్స్ అమలు చేస్తారనడంలో డౌటే లేదు. ఏపీ అభివృద్ధి కోసం బాబు ఏదైనా అడిగితే కేంద్ర మంత్రులు కాదనలేని పరిస్థితి. అది అమరావతి రింగ్‌రోడ్ అయినా..రాజధాని అభివృద్ధి కోసం నిధులైనా..కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి నిధులు తెస్తున్నారు. అలా తన అనుభవం, అడ్మినిస్ట్రేషన్ స్కిల్స్, ఫ్యూచర్ బేస్డ్ డెవలప్‌మెంట్ ప్లాన్స్‌తో నవ్యాంధ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారు చంద్రబాబు. అందుకే బాబు రూటే సెపరేటు అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## రాజకీయాల్లో... రక్త సంబంధం అంతా ట్రాష్..
## అన్నా లేదు.. చెల్లి లేదు.. ఏక్ నిరంజన్

బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత కాక మామూలుగా లేదు. నిజమే రక్త సంబంధం.. ఆప్యాయతలు.. రాఖీ పండగలు.. ఇవన్నీ ట్రాష్. రాజకీయాలలో పదవులు, అధికారం, ఆధిపత్యమే ముఖ్యం. తెలుగు రాష్ట్రాల్లో ఇది మరోసారి రుజువయింది. అధికారంలో ఉన్ననాళ్లు కలసి మెలిసి ఉన్నట్లు లేనిపోని ప్రేమలు పంచుకున్న వారే అధికారం కోల్పోయిన తర్వాత పగ పెంచుకుంటున్నారు. మరి తేడా ఆస్తుల వల్ల వచ్చిందా? లేదా పార్టీలో తమకు కూడా పార్ట్ నర్ షిప్ ఇవ్వాలని కోరుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందన్నది తెలియదు కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇది సర్వసాధారణమయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లు విడిపోయిన తర్వాత జరుగుతున్న ఈ పరిణామాలు రెండు పెద్ద కుటుంబాలను నడిరోడ్డు మీదకు నెట్టేశాయి. అక్కడా .. ఇక్కాడా సేమ్ పాలిటిక్స్.. కాకుంటే క్యారెక్టర్ యాక్టర్లు వేరు. పొలిటికల్ సీన్ మాత్రం సేమ్ టు సేమ్.

**ఇద్దరు నేతలు పోరాడి...**

ఇద్దరు నేతలు.. ఒకరు కొన్ని దశాబ్దాల పాటు పోరాడి.. చివరకు పార్టీని అధికారంలోకి తెచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం. అదే సమయంలో తెలంగాణ కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించి తెచ్చిన కేసీఆర్ కుటుంబం. ఇద్దరు నేతలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. వారి పోరాటం అందరికీ స్ఫూర్తి. ఎందుకంటే అసమాన్యమైన ఘనతను సాధించి చరిత్ర సృష్టించారు. అయితే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రాజకీయంగా ఇబ్బందుల పడుతున్న వేళ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పదేళ్ల పాటు కాంగ్రెస్ ను అధికారంలోకి తేగలిగారు. ఇక రాదు రాదు అనుకుంటున్న తెలంగాణ ను తెచ్చిన కేసీఆర్ కూడా బీఆర్ఎస్ ను దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉంచారు.

**ప్రాధాన్యత ఇవ్వలేదని షర్మిల...**

2014లో వైసీపీ అధికారంలోకి రాకపోయినా అన్నా చెల్లెళ్లయిన జగన్, షర్మిల మధ్య విభేదాలు తలెత్తలేదు. జగన్ జైలుకు వెళ్లినప్పుడు షర్మిల పార్టీ వ్యవహారాలను చూసుకోవడమే కాకుండా పాదయాత్ర కూడా చేశారు. 2019 ఎన్నికలలో అధికారం వచ్చిన తర్వాత మొదలయిన అన్నా చెల్లెళ్ల మధ్య విభేదాలు2024 లో ఓటమి తర్వాత విడిపోయే పరిస్థితికి తలెత్తాయి. జగన్, వైఎస్ షర్మిల మధ్య రాజకీయ వైరుధ్యమే కాదు. ఆస్తి తగాదాలు కూడా తోడవ్వడంతో ఇద్దరూ ఉప్పు నిప్పులా తయారయ్యారు. ఇద్దరి దారులు వేరు అయ్యాయి. తండ్రి వైఎస్ మరణం తర్వాత తల్లి విజయమ్మ ఎటూ తేల్చుకోలేని స్థితిలో చివరకు కూతురు పంచన చేరిపోయారు. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అన్నాచెల్లెళ్లయిన వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఇద్దరు వేర్వేరు పార్టీల్లో ఉంటూ అధికారం కోస ప్రయత్నిస్తున్నారు. జగన్ ను ఓడించడమే లక్ష్యంగా గత ఎన్నికల్లో షర్మిల పనిచేశారంటే ఇక వారు కలవడం అనేది కుదరదన్నది స్పష్టమయింది.

**కవిత వేరు కుంపటి ఖాయమైనట్లేనా?**

ఇక తాజాగా తెలంగాణలోనూ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటంతో పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. కేటీఆర్ రాష్ట్ర మంత్రిగా, కవిత నాడు ఎంపీగా ఢిల్లీ రాజకీయాలకు పరిమితమయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో కవిత ఎంపీగా ఓడిపోవడంతో పాటు 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో అన్నా చెల్లెళ్ల మధ్య గొడవలు తారా స్థాయికి చేరుకున్నాయి. కవిత నేరుగా కేటీఆర్ ను విమర్శిస్తూ మాట్లాడుతున్నారంటే ఆమె టార్గెట్ అన్న అని అర్థమవుతుంది. అన్న తనను తండ్రికి దూరం చేస్తున్నారని, పార్టీలో తనకు, తన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడానికి సోదరుడు కేటీఆర్ కారణమని నమ్ముతున్నారు. అందుకే ఆమె బరస్ట్ అవుతున్నారు. ఇక వీరిద్దరూ కలసి నడిచేది కాదన్నది నేడు కవిత చేసిన వ్యాఖ్యలతో అర్థమయింది. కేసీఆర్ కళ్ల ముందే కూతురు, కొడుకు కొట్లాట ఆయనకు మాత్రం తలనొప్పిగా తయారయిందనే చెప్పాలి. మొత్తం మీద అన్నా చెల్లెళ్ల ఆధిపత్య పోరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# సినిమాలు లేవు కానీ అవి మాత్రం ఫుల్లు..!



బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ టాలెంట్ గురించి తెలిసిందే. మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి సూపర్ స్టార్ మహేష్ 1 నేనొక్కడినే సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన కృతి సనన్ అప్పటి నుంచి తన టాలెంట్ చూపిస్తూ వచ్చింది. బాలీవుడ్ లో తనని చూసి హేళన చేసిన వారిని మళ్లీ తన గురించి పొగిడేలా చేసుకుంది అమ్మడు. కృషి, పట్టుదల ఉంది కాబట్టే కృతి సనన్ కెరీర్ అప్ అండ్ డౌన్స్ అన్నిటినీ తట్టుకుంటూ వస్తుంది. ఐతే ఆదిపురుష్ తో పాన్ ఇండియా అటెంప్ట్ చేసినా సరే అది వర్క్ అవుట్ కాలేదు. లాస్ట్ ఇయర్ క్రూ, దూ పట్టి ఇంకా మరో సినిమా చేసింది. ఐతే కృతి సనన్ కెరీర్ ఒకప్పటిలా దూకుడుగా లేదని అర్థమవుతుంది. ప్రస్తుతం అమ్మడు తెర ఇష్క్ మైన్ సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తోనే సినిమాపై ఒక రేంజ్ అంచనాలు పెంచారు. ఐతే సినిమాల విషయాల్లో వెనకపడినా సరే వాణిజ్య ప్రకటనల్లో మాత్రం అమ్మడు దూసుకెళ్తుంది. ముఖ్యంగా ఐపిఎల్ సీజన్ అయ్యే సరికి ఓవర్ ఓవర్ కి మధ్యలో ఏదో ఒక యాడ్ లో కృతి సనన్ కనిపిస్తుంది.ప్రస్తుతం అమ్మడు మోటరోలా తో పాటుగా లెదర్ హ్యాండ్ బ్యాగ్స్ కంపెనీకి బ్రాండింగ్ చేస్తుంది. ఇవి రెండే కాదు మరో బ్రాండ్ కి అంబాసిడర్ గా ఉంటుంది. ఐపీఎల్ సీజన్ లో ఏ భాషలో మ్యాచ్ చూసినా అందరికీ కృతి సనన్ యాడ్ మాత్రం దర్శనమిచ్చింది. కృతి సనన్ కూడా సినిమాల గ్యాప్ లో ఇలా తనకు ఇష్టమైన మోడలింగ్ చేయడాన్ని ఎంజాయ్ చేస్తుంది.కెరీర్ విషయంలో పెద్దగా పట్టింపులు ఏమి లేనట్టు కనిపిస్తున్న కృతి సనన్ తన దాకా వచ్చిన ఏ అవకాశాన్ని వదలకూడదని ఫిక్స్ అయ్యింది. తెలుగులో కెరీర్ మొదట్లోనే 1 నేనొక్కడినే, దోచెయ్ సినిమాలు చేసిన కృతి సనన్ మళ్లీ ఇటు వైపు రావాలన్న ఆలోచన లేదన్నట్టుగా కనిపిస్తుంది. కృతి సనన్ సినిమాలు ఎలా ఉన్నా యాడ్స్ లో ఆమె ఆడియన్స్ ని అలరిస్తుంది. ఐతే యాడ్స్ ఎన్ని చేసినా సినిమాల రేంజ్ సినిమాలే కాబట్టి కృతి సనన్ మళ్లీ తెర మీద మంచి పాత్రల్లో ప్రేక్షకులను అలరించాలని కోరుతున్నారు ఆమె ఫ్యాన్స్.




**సోనాక్షి సిన్హా హృదయాలను గెలుచుకున్న టైమ్‌లెస్ రెడ్ శారీ లుక్**



**మృదువైన పింక్ చీరలో మనోహరమైన చిరునవ్వుతో వాణి భోజన్**

# కేతికా పాప.. ట్రాక్ లోకి వచ్చినట్లేనా?



కేతికా శర్మ టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. 2016లో 'రొమాంటిక్' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, తన గ్లామర్, నటనతో అభిమానులను ఆకర్షించింది. 'రంగ రంగ వైభవంగా', 'లక్ష్య' సినిమాల్లో కూడా నటించినప్పటికీ, ఆమె కెరీర్ ఊహించిన స్థాయిలో ఊపందుకోలేదు. చాలా కాలంగా స్టార్ హీరోయిన్ గా క్రేజ్ ఆదుకోవాలని చూస్తున్న కేతికాకు సరైన అవకాశాలు రాక, కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొంది. అయితే, ఇటీవల ఆమె కెరీర్‌లో కొత్త మలుపు చోటుచేసుకుంది. కేతికా నటించిన 'సింగిల్' సినిమా మే 9 విడుదలై బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. శ్రీ విష్ణు సరసన నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో ఆమె నటన, గ్లామర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సినిమా రూ. 25 కోట్ల గ్రాస్‌తో రెండో వారంలోనూ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సక్సెస్‌తో కేతికా మరోసారి దర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించింది, ఆమె కెరీర్‌లో కొత్త ఊపిరి లభించినట్లు కనిపిస్తోంది. లేటెస్ట్ గా కేతికాకు మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న నెక్స్ట్ సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. 'అనార్కలి' టైటిల్‌తో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కేతికా తో పాటు మరో హీరోయిన్ కూడా రవితేజ సరసన నటించనున్నట్లు టాక్. సినిమాను కిషోర్ తిరుమల డైరెక్ట్ చేయనున్నాడు. ఈ అవకాశం కేతికా కెరీర్‌లో కీలక మలుపుగా మారనుందని అంటున్నారు. రవితేజతో సినిమా అవకాశం దక్కడం కేతికాకు టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాన్ని తెచ్చిపెట్టింది. ఈ సినిమా షూటింగ్ జూన్ లో మొదలవనుంది, అలాగే చిత్రంలో కేతికా పాత్ర స్టైలిష్ లుక్‌తో ఆకర్షణీయంగా ఉంటుందని టాక్. ఈ సినిమా కోసం ఆమె ఇప్పటికే సన్నాహాలు మొదలుపెట్టింది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆమె కసిగా ఉన్నట్లు సమాచారం. 'సింగిల్' సినిమా సక్సెస్ తర్వాత కేతికా కాన్ఫిడెన్స్ రెట్టింపు అయింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడటంతో, వరుస అవకాశాలు వస్తున్నాయి. రవితేజ సరసన నటించే అవకాశం ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మొత్తంగా, కేతికా శర్మ కెరీర్ ఇప్పుడు సరైన ట్రాక్‌లోకి వచ్చినట్లు కనిపిస్తోంది. ఇక రాబోయే సినిమాలు బాక్సాఫీస్ వద్ద అమ్మడికి ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.